క్లుప్తంగా

ఎమ్మెల్యే బుర్రా శుభాకాంక్షలు


ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్

కనిగిరి రూరల్: ఎమ్మెల్యే, టీటీడీ పాలక మండలి సభ్యుడు బుర్రా మధుసూదన్ యాదవ్ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. పవిత్ర రంజాన్ మాసంలో ముప్పై రోజుల కఠిన ఉపవాస దీక్షల అనంతరం శనివారం నిర్వహించుకునే రంజాన్ (ఈద్- ఉల్- ఫితర్) పండగను సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.

ముస్లింలకు వరికూటి శుభాకాంక్షలు

సింగరాయకొండ: దానధర్మాలకు ప్రతీక అయిన రంజాన్ పండగను ముస్లింలు సుఖసంతోషాలతో నిర్వహించుకోవాలని వైఎస్సార్ సీపీ కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

ప్రతిభా పరీక్షలతో సామర్థ్యాలు బహిర్గతం

పామూరు: ప్రతిభా పరీక్షలు విద్యార్థుల్లోని అంతర్గత శక్తిసామర్థ్యాలను వెలికితీస్తాయని స్థానిక అక్షర జూనియర్ కళాశాల కరస్పాండెంట్ కదిరి బాబూ రంగారావు అన్నారు. 2022-23 విద్యా సంవత్సరంలో 10వ తరగతి పరీక్షలు రాసిన పామూరు, సీఎస్‌పురం, వెలిగండ్ల మండలాలతోపాటు నెల్లూరు జిల్లా వరికుంటపాడు, దుత్తలూరు, వింజమూరు మండలాలకు చెందిన విద్యార్థులకు ఐఐటీలో ప్రతిభాపరీక్ష నిర్వహించారు. ప్రథమ స్థానంలో పామూరు సెయింట్‌మార్క్స్ విద్యార్థిని రొంపిచర్ల అబ్దుల్ బసిత్, ద్వితీయ స్థానంలో నిలిచిన నెల్లూరు జిల్లా వరికుంటపాడు మండలం జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల విద్యార్థి కుక్కపల్లి జాహ్నవి, తృతీయ స్థానంలో నిలిచిన వింజమూరుకు చెందిన పులిమి విష్ణువర్ధన్‌సాయితో పాటు మరో 12 మందికి ప్రోత్సాహక బహుమతులు అందజేశారు.

నేడు గడప గడపకు మన ప్రభుత్వం

పామూరు: గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం శనివారం మండలంలోని మోపాడు సచివాలయ పరిధిలోని గ్రామాల్లో ఎమ్మెల్యే, టీటీడీ పాలక మండలి సభ్యుడు బుర్రా మధుసూదన్ యాదవ్ ఆధ్వర్యంలో సాయంత్రం నిర్వహించనున్నారు. ఈమేరకు ఎంపీడీవో వి.శ్రీనివాసులు తెలిపారు.

820 పొగాకు బేళ్లు కొనుగోలు

టంగుటూరు: స్థానిక వేలం కేంద్రానికి పొందూరు గ్రామానికి చెందిన రైతులు 935 బేళ్లు తీసుకురాగా 872 కొనుగోలయ్యాయి. గరిష్ఠ ధర రూ.200, కనిష్ఠ ధర రూ.160, సరాసరి ధర రూ.196.86 పలికింది. వేలంలో 17 మంది వ్యాపారులు పాల్గొన్నారని నిర్వహణాధికారి శ్రీనివాసరావు తెలిపారు.


టంగుటూరులో వేలంలో పాల్గొన్న వ్యాపారులు

అభివృద్ధి, సంక్షేమంతో జనరంజక పాలన

పామూరు: అభివృద్ధి, సంక్షేమం రెండుకళ్లుగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జనరంజక పాలన అందిస్తున్నారని ఎమ్మెల్యే, టీటీడీ పాలక మండలి సభ్యుడు బుర్రా మధుసూదన్‌యాదవ్ అన్నారు. గడప గడపకూ మన ప్రభుత్వం శుక్రవారం మండలంలోని మోపాడు సచివాలయ పరిధిలోని మోపాడు, బీసీకాలనీ, ఎస్టీకాలనీ, ఎస్సీకాలనీల్లో నిర్వహించారు. పలు సమస్యలకు పరిష్కారం చూపారు. ఈఏడాది నుంచి కార్పొరేట్ పాఠశాలల్లో పేదలకు 25 శాతం సీట్లను కేటాయించనున్నారన్నారు.

ఎస్టీల అభ్యున్నతికి ప్రాధాన్యం

రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఎస్టీల అభ్యున్నతికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నారని ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. ఇరిగేషన్ శాఖకు చెందిన స్థలంలో 3 దశాబ్దాలుగా ఉంటున్నామని అధికారులు కాలనీలు కట్టుకునేందుకు ఒప్పుకోవడంలేదని ఎమ్మెల్యేకు వారు తెలిపారు. స్థలం కేటాయించి కాలనీ మంజూరుచేయిస్తానని మీరు వెళ్తారా అని ఎమ్మెల్యే వారిని ప్రశ్నించగా వారు సంతోషం వ్యక్తం చేశారు. ఎంపీపీ గంగసాని లక్ష్మి, జెడ్పీటీసీ చప్పిడి సుబ్బయ్య, వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగసాని హుసేన్‌రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు కల్లూరి రామిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, సర్పంచ్ చప్పిడి వరలక్ష్మి, కోఆప్షన్ నాయబ్ రసూల్, సచివాలయాల మండల కన్వీనర్ ఖాదర్ బాషా, గట్లా విజయబాస్కర్‌రెడ్డి, జె.గోవిందయ్య, కోటా వెంకట కొండారెడ్డి, దండు నారాయణ, చప్పిడి అజయ్, బొట్లా రామ్మూర్తి, పాలకొండు దొరబాబు, మోరబోయిన చినహుస్సేన్‌రావు యాదవ్, జి.వెంకటేశ్వరరెడ్డి, కోటా వెంకట క్రిష్టారెడ్డి, గోవర్ధన రాధాక్రిష్ణ, నాగేశ్వరరావు, మన్నేపల్లి విజయ్‌శేఖర్, నీరుకట్టు వేణు, మూల కోటరెడ్డి పాల్గొన్నారు.


పామూరు: సంక్షేమ పథకాల లబ్ధిని వివరిస్తున్న ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్

ఎమ్మెల్యే బుర్రా ప్రత్యేక పూజలు


గంగమ్మ ఆలయంలో పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బుర్రా

పామూరు: మండలంలోని మోపాడు రిజర్వాయర్‌వద్దగల శ్రీగంగాభవాని ఆలయంలో ఎమ్మెల్యే, టీటీడీ పాలకమండలి సభ్యుడు బుర్రా మధుసూదన్ యాదవ్ శుక్రవారం ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. గంగాభవాని ఆలయం శిఖర నిర్మాణం, ఆలయ ప్రాంగణంలో పోతురాజు విగ్రహ ఏర్పాటు పనులను ఎమ్మెల్యే స్థానిక నాయకులతో కలిసి పర్యవేక్షించారు. పూజల అనంతరం ఎమ్మెల్యేను స్థానిక నాయకులు ఘనంగా సన్మానించారు. ఎంపీపీ గంగసాని లక్ష్మి, జెడ్పీటీసీ చప్పిడి సుబ్బయ్య, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగసాని హుసేన్‌రెడ్డి, కార్యవర్గ సభ్యులు కల్లూరి రామిరెడ్డి, సర్పంచ్ చప్పిడి వరలక్ష్మి, మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, గట్లా విజయబాస్కర్‌రెడ్డి, చప్పిడి అజయ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

పంపిణీకి భూములు గుర్తించండి

కనిగిరి రూరల్: పేద వర్గాలకు భూ పంపిణీ చేసేందుకు అన్ని పంచాయతీల్లోని ఏడబ్ల్యూ భూములను గుర్తించాలని ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డీఓ అజయ్‌కుమార్ అధ్యక్షతన అసైన్మెంట్ కమిటీల పై సమీక్ష సమావేశం శుక్రవారం జరిగింది. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ పేద వర్గాలకు ఎకరా వంతును భూ పంపిణీ చేసేందుకు అర్హుల జాబితాలను సిద్ధం చేయాలన్నారు. ఆర్డీఓ అజయ్‌కుమార్ మాట్లాడుతూ పూర్తి స్థాయి నివేదికను అందచేస్తానని తెలిపారు. ఆరు మండలాల తహసీల్దార్లు యు. పుల్లారావు, నాగార్జునరెడ్డి, హరిబాబు, ప్రసాద్, బాలకిషోర్, శ్రీనివాసులు, ఆరు మండలాల రెవెన్యూ అధికారులు, మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, ఎంపీపీలు దంతులూరి ప్రకాశం, రామన తిరుపతిరెడ్డి, గాయం బలరాంరెడ్డి, జెడ్పీటీసీలు కస్తూరిరెడ్డి, మేకల శ్రీనివాసులు, పార్టీ పట్టణ మండల అధ్యక్షులు రంగనాయకులరెడ్డి, అట్లా రామచంద్రారెడ్డి, సంగు సుబ్బారెడ్డి, యక్కంటి శ్రీనివాసులరెడ్డి, పార్టీ నాయకులు పాల్గొన్నారు.


అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్

వైభవంగా రామానుజాచార్యుల చిరు తిరునాళ్ల


రామానుజాచార్యుల ఉత్సవ విగ్రహానికి గ్రామోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

సింగరాయకొండ: పురాణ ప్రసిద్ధి చెందిన పాతసింగరాయకొండలోని వరాహ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో రామానుచార్యుల చిరు తిరునాళ్లలో భాగంగా శుక్రవారం ఢిల్లీ ఉత్సవం నిర్వహించారు. రామానుజాచార్యుల ఉత్సవ విగ్రహానికి పూజలు చేసి గ్రామోత్సవం నిర్వహించారు. ఆలయ ట్రస్టుబోర్డు చైర్మన్ పామర్తి మాధవరావు మాట్లాడుతూ మే 30 నుంచి స్వామి వారి బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయని పేర్కొన్నారు. ఏటా బ్రహ్మోత్సవాలకు ముందు ఆనవాయితీగా రామానుజాచార్యుల చిరు తిరునాళ్ల కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ఈఓ పి.కృష్ణవేణి, ఆలయ ప్రధాన అర్చకులు ఉదయగిరి వెంకట శేష లక్ష్మీనరసింహాచార్యులు, ఉదయగిరి లక్ష్మీనరసింహాచార్యులు పాల్గొన్నారు.

గృహ నిర్మాణాలు వేగంగా పూర్తి చేయండి

జరుగుమల్లి(సింగరాయకొండ): జగనన్న లేఔట్లలో లబ్ధిదారులు త్వరితగతిన ఇళ్ల నిర్మాణాలు చేపట్టి పూర్తి చేయాలని మండల ప్రత్యేకాధికారి, దేవదాయ అసిస్టెంట్ కమిషనర్ గ్రంధి మాధవి సూచించారు. జరుగుమల్లి మండల కేంద్రంలోని గ్రామ సచివాలయంలో శుక్రవారం జగనన్న లేఔట్లపై మండల స్థాయి సమీక్ష నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ.. ప్రస్తుతం ఇసుక కొరత లేదని, బిల్లులు కూడా త్వరితగతిన వస్తున్నాయన్నారు. జగనన్న కాలనీలో 50 శాతానికి పైగా ఇళ్ల నిర్మాణాలు చేపడితే విద్యుత్, నీరు, రోడ్లు తదితర మౌలిక వసతులు కూడా ఏర్పాటు చేస్తామని చెప్పారు. అనంతరం తూమాడు పంచాయతీలోని చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలించారు. ఎంపీడీఓ పి.రామకృష్ణ, ఈఓఆర్డీ శ్రీనివాసరావు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ రమేష్ బాబు పాల్గొన్నారు.


సమీక్షలో మాట్లాడుతున్న మండల ప్రత్యేకాధికారి మాధవి

కూలీలకు కనీస వేతనం రూ.272

జరుగుమల్లి(సింగరాయకొండ): వేసవిలో ఉపాధి హామీ పథకం కింద పని చేసే కూలీలకు కనీస వేతనం రూ.272 లభిస్తుందని ఎంపీడీఓ పి.రామకృష్ణ తెలిపారు. జరుగుమల్లి మండలం దావగూడూరులో ఉపాధి హామీ పనులను శుక్రవారం తనిఖీ చేశారు. జాబ్‌కార్డు ఉన్న కూలీలందరికీ పని కల్పించాలని సిబ్బందిని ఆదేశించారు. ఏపీఓ కె.నాగరాజు, సిబ్బంది ఉన్నారు.


ఉపాధి హామీ పనులను పరిశీలిస్తున్న ఎంపీడీఓ

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం


అశోక్‌బాబుకు ఘన స్వాగతం పలుకుతున్న నెన్నూరుపాడు గ్రామస్తులు

- గడపగడపకూ తిరిగి వివరించిన వరికూటి

కొండపి: ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని కొండపి వైఎస్సార్ సీపీ సమన్వయకర్త వరికూటి అశోక్‌బాబు పేర్కొన్నారు. మండలంలోని నెన్నూరుపాడు గ్రామంలో శుక్రవారం అధికారులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లతో కలిసి అశోక్‌బాబు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిని ప్రతి కుటుంబానికి వివరించారు. తొలుత అశోక్‌బాబుకు గ్రామ సర్పంచ్ మారెడ్డి వెంకటేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించారు. ప్రజల అనుమతితో ఇంటింటికీ మానమ్మకం నువ్వే జగనన్న స్టిక్కర్లు అంటించారు. వరికూటి మాట్లాడుతూ.. చంద్రబాబు పని గట్టుకుని ప్రభుత్వం మీద పనికిమాలిన విమర్శలు చేస్తున్నారని, ఆయనను ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జగనన్నని మరోమారు సీఎంగా చేసుకోవాలన్నారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ అడ్రస్ గల్లంతుకావడం ఖాయమన్నారు. కార్యక్రమంలో మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ గోగినేని వెంకటేశ్వరరావు, గ్రామ సర్పంచ్ మారెడ్డి వెంకటేశ్వరరెడ్డి, పొన్నలూరు జెడ్పీటీసీ బెజవాడ వెంకటేశ్వర్లు, వైస్ ఎంపీపీ వేముల వెంకటప్రసాద్, మండల కోఆప్షన్ మెంబర్ బాబురావు, వల్లంరెడ్డి రమణారెడ్డి, యం గోవిందుక్రిష్ణమూర్తి, పోటు శ్రీనివాసరావు, ఆరికట్ల కోట్లింగయ్య, ఆరికట్ల హరినారాయణ, గొట్టిపాటి మురళి, ఆళ్ల శ్రీనివాసరెడ్డి, బచ్చల కోటు, దివి శ్రీనివాసరావు, మోపర్తి నారాయణ, గుంటుపల్లి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.


సంక్షేమ లబ్ధిని వివరిస్తున్న సమన్వయకర్త అశోక్‌బాబు

ముస్లింలకు రంజాన్ తోఫా పంపిణీ


ముస్లింలకు రంజాన్ తోఫా అందజేస్తున్న ఏఎస్సై బాషా

సింగరాయకొండ: రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని ముస్లింలకు ఏఎస్సై షేక్ మహబూబ్‌బ్ బాషా ఆధ్వర్యంలో స్థానిక చంద్రబాబు కాలనీలో నివసిస్తున్న 50 మంది పేద ముస్లిం కుటుంబాలకు రూ.700 విలువైన నిత్యావసర వస్తువుల కిట్లు అందజేశారు. ఏఎస్సై దాతృత్వాన్ని ముస్లింలు కొనియాడారు.

జగనన్న పాలనలో ఇంటింటా సంక్షేమ కాంతులు


పీసీపల్లి: సీఎం జగన్ పాలనను ప్రజలకు వివరిస్తున్న నాయకులు


పామూరులో బుక్ లెట్ అందజేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

పామూరు: సంక్షేమ పథకాలతో పేదలకు ఆర్థిక భరోసా ఇచ్చి ఇంటింటా సంక్షేమ కాంతులు నింపిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందని పామూరు ఉపసర్పంచ్ యాదాల వెంకట సాయికిరణ్ అన్నారు. ఎస్టీ కాలనీలో శుక్రవారం మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఓగూరి ఏడుకొండలు, పిడుగు శ్రీనివాసులు, నీరుకట్టు నాయబ్‌రసూల్, వాయినేని రాఘవ, ఆవుల నారాయణ, రమణారెడ్డి, దేవెండ్ల గురుస్వామి, పాతపాటి బ్రహ్మనాయుడు, శీలం గురునాథం, గంజిగుంట్ల సుబ్బారావు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు పాల్గొన్నారు.

పీసీపల్లి: మండల పరిధిలోని చింతగుంపల్లిలో మేకల మాల్యాద్రి, కొండారెడ్డి, పెదయిర్లపాడులో ఓకేరెడ్డి, పీసీపల్లిలో బొద్రారెడ్డి, వెంగళాయపల్లిలో ఏరువ నరసింహం, శీలం సుదర్శనం ఆధ్వర్యంలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ మండలంలో ఏ ఇంటికి వెళ్లినా సీఎం జగన్ ప్రభుత్వ సంక్షేమ పథకాలతో సంతోషంగా ఉన్నారన్నారు. వారి ఇళ్ల వద్దకు మమ్మల్ని అపూర్వ స్వాగతం పలుకుతున్నారు. అనంతరం జగనన్నే మా భవిష్యత్తు స్టిక్కర్లను అంటించారు.

వేసవిలో జాగ్రత్త

హనుమంతునిపాడు: పక్కా ఇళ్ల నిర్మాణాలు త్వరత గతిన పూర్తి చేయాలని ఎంపీడీఓ జీవీ క్రిష్టారావు అన్నారు. శుక్రవారం హాజీపురంలో పక్కా ఇళ్ల నిర్మాణాలు, ముప్పళ్లపాడులో డంపింగ్ యార్డులను పరిశీలించారు. వేసవిలో వడ దెబ్బ తగలకుండా ముందస్తు జాగ్రత్తగా ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. పొడి, తడి చెత్తను వేరుగా చెత్త బండిలో వేయాలన్నారు. ఈఓఆర్డీ షేక్ షరీఫ్, కార్యదర్శి ఆచారి, ఆరోగ్య సిబ్బంది ఉన్నారు.

టంగుటూరు తహసీల్దార్‌గా సంజీవరావు

టంగుటూరు: టంగుటూరు తహసీల్దార్‌గా కె.సంజీవరావు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న తహసీల్దార్ చిరంజీవి బదిలీపై కలెక్టర్ కార్యాలయానికి అటాచ్ చేస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. నూతన తహసీల్దార్‌ను వీఆర్ఏ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పాలడుగు వివేకానంద, రెవెన్యూ సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు.

పేదల అభ్యున్నతే సీఎం జగన్ లక్ష్యం

పొన్నలూరు: గ్రామాల్లోని పేదల అభ్యున్నతే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ లక్ష్యమని జేసీఎస్ మండల కన్వీనర్ పిల్లి తిరుపతిరెడ్డి పేర్కొన్నారు. మండలంలోనే రాజోలుపాడు పంచాయతీలో శుక్రవారం జగనన్నే మా భవిష్యత్తు, మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం నిర్వహించారు. గ్రామాల్లోని ఇంటింటికి తిరిగి ప్రభుత్వ సంక్షేమ క్యాలెండర్ అందజేసి పథకాలను వివరించారు. అలాగే ప్రభుత్వ పనితీరుపై ప్రజల నుంచి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పల్నాటి వెంకటేశ్వరరెడ్డి, ఎంపీపీ కొండాబత్తిన మాధవరావు, సర్పంచ్ మార్తాల వెంకటేశ్వరరెడ్డి, సచివాలయ కన్వీనర్ నేలపాటి పెద్దులు, పిల్లి మాల్యాద్రిరెడ్డి, పిల్లి వసంత, గృహసారథులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి

- 39 పనులకు రూ.1.60 కోట్లు మంజూరు
- పంచాయతీరాజ్ ఈఈ వై కోటేశ్వరరావు

మద్దిపాడు: గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో గుర్తించిన పనులు సకాలంలో పూర్తి చేయడమే లక్ష్యమని పంచాయతీరాజ్ ఈఈ వై.కోటేశ్వరరావు పేర్కొన్నారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో చేపట్టిన మరమ్మతు పనులను శుక్రవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండల పరిధిలో 13 నూతన రైతు భరోసా కేంద్రాలు, హెల్త్‌సెంటర్లు, సచివాలయాలు మంజూరయ్యాయన్నారు. మద్దిపాడు సచివాలయం పనులు కోర్టు కేసు కారణంగా ప్రారంభం కాలేదన్నారు. 90 శాతం బిల్లులు చెల్లించామని, మిగిలినవి త్వరలో ఇస్తామని పేర్కొన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో 39 పనులు గుర్తించగా ప్రభుత్వం రూ.1.60 లక్షలు మంజూరు చేసిందన్నారు. మండలంలోని వేమవరం గ్రామంలో ఇప్పటికే పనులు పూర్తి చేశామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ వాకా వెంకటరెడ్డి, పంచాయతీరాజ్ డీఈ జె.రవిబాబు, జేఈ జాలయ్య, మద్దిపాడు, గుండ్లసముద్రం సర్పంచ్‌లు కె.భాస్కర్, మరియబాబు, తూగుట్ల నర్సారెడ్డి పాల్గొన్నారు.


ఎంపీడీఓ కార్యాలయ మరమ్మతు పనులు పరిశీలిస్తున్న పీఆర్ ఈఈ కోటేశ్వరరావు

కారు బోల్తా.. ఒకరికి గాయాలు


బోల్తా పడిన కారు

సీఎస్‌పురం (పీసీపల్లి): ప్రమాదవశాత్తు కారు బోల్తాపడి ఒకరికి గాయాలైన సంఘటన మండలంలోని కంభంపాడు పెదరాజుపాలెం గ్రామాల మధ్యలో శుక్రవారం జరిగింది. మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన ముప్పాళ్ల విక్రమ్ రాజు తన భార్యతో కలసి పెదరాజుపాలెంలోని అత్తగారి ఇంటికి వెళ్లాడు. భార్యను అత్తగారి ఇంటి వద్ద ఉంచి తిరిగి కొత్తపల్లికి వెళ్తుండగా కంభంపాడు సమీపంలో కారుకు అడ్డుగా వచ్చిన జింకను తప్పించే క్రమంలో కారు అదుపుతప్పి బోల్తా పడింది. విక్రం రాజు స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. బాధితుడిని ప్రైవేటు వాహనంలో పామూరు వైద్యశాలకు తరలించారు.

నేడు నరసింహస్వామి నూతన ధ్వజస్తంభం ఊరేగింపు

సింగరాయకొండ: పురాణ ప్రసిద్ధి చెందిన పాతసింగరాయకొండ వరాహ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలోని యోగానంద లక్ష్మీనరసింహస్వామి ఉపాలయంలో ఏర్పాటు చేయనున్న నూతన ధ్వజస్తంభం ఊరేగింపు శనివారం సాయంత్రం 4 గంటలకు ప్రారంభమవుతుందని ట్రస్టు బోర్డు చైర్మన్ పామర్తి మాదవరావు తెలిపారు. ధ్వజస్తంభ ప్రతిష్ఠకు తెనాలికి చెందిన దాసరి కృష్ణకుమార్ తన అక్క, బావ ఆదిపూడి సూర్యకుమారి, రామచంద్రరావు జ్ఞాపకార్థం రూ.8 లక్షలు అందజేశారని ఆలయ ప్రధాన అర్చకులు ఉదయగిరి వెంకట శేష లక్ష్మీనరసింహాచార్యులు తెలిపారు. ధ్వజస్తంభాన్ని తెనాలి నుంచి లారీలో తీసుకువస్తారని ఆర్టీసీ బస్టాండ్ నుంచి ఆలయం వరకు ఊరేగింపుగా తీసుకెళ్తామని ఈఓ పి.కృష్ణవేణి పేర్కొన్నారు. భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఈఓ విజ్ఞప్తి చేశారు.

నాణ్యమైన విద్య అందించాలి

పొన్నలూరు: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని ఎంఈఓ ఇడవలపాటి రవిచంద్రబాబు పేర్కొన్నారు. మండలంలోని కోటపాడు ప్రాథమిక పాఠశాలను శుక్రవారం ఆయన తనిఖీ చేసి మధ్యాహ్న భోజనం, విద్యార్థుల విద్యా సామర్థ్యాన్ని పరిశీలించారు. ఎంఈఓ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. మోనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని విద్యార్థులకు అందించాలన్నారు. ప్రభుత్వం అందించే వనరులు, వసతులతో పాటు గ్రామస్తుల సహకారంతో పాఠశాలలను అభివృద్ధి చేయాలన్నారు. ఉపాధ్యాయులు ప్రతి రోజు సమయపాలన తప్పక పాటించాలన్నారు.

చలివేంద్రాలు ప్రారంభం

మద్దిపాడు: మండలం కేంద్రమైన మద్దిపాడులోని బస్టాండ్ సెంటర్, ఎంపీడీఓ కార్యాలయ ఆవరణంలో ఎంపీపీ వాకా వెంకటరెడ్డి, తహసీల్దార్ జగదీష్ చేతులమీదుగా శుక్రవారం చలివేంద్రాలను ప్రారంభించారు. దాత ఇనుకొల్లు కోటిరెడ్డిని ఎంపీపీ అభినందించారు. మిగిలిన పంచాయతీల్లో చలివేంద్రాల ఏర్పాటుకు దాతలు ముందుకు రావాలని తహసీల్దార్ కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ కె.భాస్కర్, కోఆప్షన్ సభ్యులు కోండ్రు ఇజ్రాయిల్, పంచాయతీ కార్యదర్శి శ్రీను, తూగుట్ల నర్సారెడ్డి, విద్యుత్ ఏఈ రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.